క్లుప్తంగా

కేఎంసీలో కంట్రోల్ యూనిట్

ఖమ్మంమయూరిసెంటర్: రానున్న మూడు రోజులు పాటు అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో అధికారులు కేఎంసీ కార్యాలయంలో ఎమర్జెన్సీ హెల్ప్ లైన్ కంట్రోల్ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. నగరంలో వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే కాల్ సెంటర్ నంబర్లు 7901298265, 9866492029 ను సంప్రదించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిలిచినా వెంటనే ఈ నంబర్లను సమాచారం అందించాలన్నారు.

ఖమ్మంరూరల్: భారీ వర్షాల కారణంగా మండల ప్రజలకు ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా సహాయక చర్యల కోసం్ల కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ప్రత్యేక విపత్తు నివారణా అధికారులను కేటాయించారు. ఎంపీడీఓ 9440906914, ఎంపీఓ 9908168675, తహసీల్దార్ 9849906080, ఎస్సై 8712659126, వైద్యాధికారి 9885559239, ఎలక్ట్రికల్ ఏఈ: 9440811546, ఇరిగేషన్ 8247078428 నంబర్లను సంప్రదించాలన్నారు.

రైతును సన్మానించిన కలెక్టర్



వెంకటేశ్వర్లను అభినందిస్తున్న కలెక్టర్

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపూడికి చెందిన రైతుసేవా కేంద్రం బాధ్యులు గుత్తా వెంకటేశ్వర్లును శనివారం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సన్మానించారు. వెంకటేశ్వర్లు గతంలో వివిధ రకాల కూరగాయలు, ఇతరత్రా పంటసాగులో మంచి దిగుబడులు సాధించడంతోపాటు, ఆధునిక వ్యవసాయ చేసి పలువురు ఆదర్శంగా నిలిచారని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ మేరకు రైతు సేవా కేంద్రం పరిధిలో రైతులకు అవసరమైన ఎరువులు అందించాలని కలెక్టర్‌ను గుత్తా కోరారు.

ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

ఖమ్మంరూరల్: గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని రూరల్ సీఐ రాజు ఉత్సవ నిర్వాహక కమిటీ సభ్యులకు సూచించారు. ఈ మేరకు శనివారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మండపాల నిర్వహణకు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదన్నారు. ఈ సమావేశంలో ఎస్సై రామారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

నేలకొండపల్లి: మండలంలోని రాజారాంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యుడు బ్రహ్మం మృతి చెందటంతో మృతుడి భార్యకి బీమా చెక్‌ను శనివారం అందించారు. గ్రామానికి చెందిన బ్రహ్మంకు సభ్యత్వం ఉండటంతో రూ. 50 వేల చెక్కును భార్య వెంకటరమణకు సొసైటీ చైర్మన్ ధీరావత్ బాలాజీ అందించారు. సొసైటీ సీఈవో పమ్మి రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

దయాకర్‌రెడ్డిని కలిసిన మార్కెట్ చైర్మన్



ఖమ్మంరూరల్: సన్మానిస్తున్న దయాకర్‌రెడ్డి

ఖమ్మంరూరల్: మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన భైరు హరినాథబాబు, కమిటీ సభ్యులు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డిని శనివారం క్యాంపు కార్యాలయంలో కలిసి తనను చైర్మన్‌గా ఎంపిక చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా హరినాథబాబును దయాకర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

నేలకొండపల్లి: నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన వెన్నపూసల సీతారాములు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్‌రెడ్డి కలిశారు. దయాకర్‌రెడ్డి చైర్మన్ సీతారాములు, డైరెక్టర్ సీత్యానాయక్ లను సత్కరించారు. కోడాలి గోవిందరావు, గుడిమళ్ల మధు, చెరువు స్వర్ణ, దుర్గారెడ్డి, జొన్నలగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	సరిపోదా శనివారం
వినోద	ఆయ్
సాయిరాం	తంగలాన్
ఆదిత్య	మిస్టర్ బచ్చన్
శ్రీనివాస	అహో విక్రమార్క
సినీ గెలాక్సీ	కమిటీ కుర్రోళ్లు, డిమాంట్ కాలనీ 2

– ఖమ్మం గాంధీచౌక్



వినాయక చవితి సమీపిస్తుండగా గణనాథుని విగ్రహాలకు గిరాకీ పెరిగింది. అన్ని పండుగలతో పోలిస్తే వినాయక చవితి పండుగకు ప్రత్యేకత ఉంటుంది. కూడళ్లలో, ఖాళీ స్థలాల్లో మండపాలు ఏర్పాటు చేసి గణనాథుడిని కొలువుదీర్చి నవరాత్రులు పూజలు నిర్వహిస్తారు. వాడవాడనా పోటీలు పడుతూ వినాయక ఉత్సవాలను జరుపుకుంటుండటంతో విగ్రహాలకు డిమాండ్ పెరిగింది. అందుకు అనుగుణంగా మార్కెట్‌లో విగ్రహాల తయారీ, విక్రయాలు జరుగుతున్నాయి.

– ఖమ్మంగాంధీచౌక్

విగ్రహానికి రంగులు దిద్దుతున్న రాజస్థానీ మహిళ



ముస్తాబవుతున్న గణపయ్య

ఆకర్షణీయంగా విగ్రహాల తయారీ

- తయారీ, విక్రయాలకు రాజస్థానీలు వలస
- ఉపాధినిస్తున్న విగ్రహాల తయారీ
- విగ్రహాల సైజు, రూపం ఆధారంగా ధరలు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న వినాయక విగ్రహాలు

సండే స్పెషల్

ఆకర్షణీయంగా తయారీ.

వినాయక విగ్రహాలను రాజస్థాన్‌కు చెందిన కళాకారులు ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారు. విగ్రహాలు అందంగా మరింత ఆకర్షణీయంగా ఉండటం కోసం స్ప్రే పెయింట్లు, మెరుపులను దిద్దుతున్నారు. విగ్రహాలకు పంచ కట్టు, కిరీటాలను అందంగా తీర్చిదిద్దుతున్నారు. అంతేగాక ఆర్డర్లపై కోరిన విధంగా పెద్ద విగ్రహాలను కూడా తయారు చేసి ఇస్తున్నారు.

సైజు, ఆకర్షణను బట్టి ధరలు

విగ్రహాల సైజు ఆకర్షణను బట్టి ధరలు నిర్ణయించి విక్రయిస్తున్నారు. ఇప్పటికే తయారు చేసిన విగ్రహాలు పలు రేట్లతో బుక్కయ్యాయి. ఎక్కువగా 5 నుంచి 13 అడుగుల విగ్రహాలను ఇక్కడ తయారు చేస్తున్నారు. ఈ విగ్రహాలకు రూ. 9 వేల నుంచి రూ. 55 వేల వరకు ధరలు పలుకుతున్నాయి. చిన్న విగ్రహాలు కూడా రూ. 2 నుంచి రూ. 3 వేలవరకు ధర పలుకుతున్నాయి. ఒక్కో ఖార్ఖానాలో 150 నుంచి 200 విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు.

విగ్రహాలతోనే ఉపాధి



వినాయక విగ్రహాలతోనే ఉపాధి పొందుతున్నాం. కుటుంబం అంతా ఇక్కడే ఉంటున్నాం. 25 ఏళ్లుగా ఈ కళనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నాం. కుటుంబంలోని అందరం ఇదే వృత్తిలో ఉన్నాం. నాన్న ముందుగా ఇక్కడకు వచ్చి కళను ప్రదర్శించి ఉపాధి పొందారు. ఆయన బాటలోనే కుటుంబం అంతా వచ్చాం.

– రమేష్, విగ్రహాల తయారీదారుడు, రాజస్థాన్

తయారీ ఖర్చులు పెరిగాయి



వినాయక విగ్రహాల తయారీ ఖర్చులు పెరిగాయి. పోటీ ఉన్న విగ్రహాలకు ఆశించిన ధర వస్తుండగా, కొన్ని విగ్రహాలకు తక్కువ ధర వస్తుంది. ఖార్ఖానాలను పెరిగాయి. ఏడాది పొడవునా విగ్రహాలను తయారు చేస్తే ఉపాధి పొందటం గగనంగా ఉంది. విగ్రహాల విక్రయాలు నిలిచిపోతే మరో ఏడాది రంగులద్ది విక్రయించాల్సి వస్తుంది.

– ఎం రాజశేఖర్, ఖార్ఖాన యజమాని

రాజస్థానీల వలస.. ఉపాధి..

పీవోపీతో విగ్రహాల తయారీకి రాజస్థానీ కళాకారులు పెట్టింది పేరు. అక్కడనుంచి ఇంటిల్లిపాది ఇక్కడకు వచ్చి తయారు చేస్తూ ఉపాధి పొందుతున్నారు. కొందరు 30 ఏళ్లుగా వలస వస్తూ విగ్రహాలను తయారు చేసి విక్రయిస్తున్నారు. ఏడాది 9 నుంచి 10 నెలల కాలం ఇక్కడే ఉంటూ విగ్రహాలను తయారు చేస్తుంటారు. ఖర్ఖానాల వద్దనే కుటుంబాలు నివాసం ఉంటూ కొందరు విగ్రహాల తయారీ, కొందరు ఆయా విగ్రహాలకు రంగులను దిద్దుతూ, మరికొందరు స్ప్రే చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ఖమ్మం నగరంలోని వైరారోడ్ వీవీ సర్కిల్, ఖానాపురం, అర్బన్ పోలీస్ స్టేషన్, వెంకటగిరి, గోపాలపురం తదితర ప్రాంతాల్లో ఖార్ఖానాలను ఏర్పాటు చేసుకుని కుటుంబ సభ్యులంతా విగ్రహాల తయారీ చేస్తున్నారు.

గుడ్లవల్లేరు నిందితులను తక్షణమే శిక్షించాలి



మాట్లాడుతున్న వెంకటేష్

ఖమ్మంమయూరిసెంటర్: ఏపీలోని కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థినుల ఆక్రోశం అక్కడి ప్రభుత్వానికి పట్టడం లేదా అని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.వెంకటేష్ ప్రశ్నించారు. కళాశాల బాత్‌రూమ్‌లో రహస్య కెమెరాలు బయటపడగా, కాలేజీ నిర్వాహకులు ప్రముఖులకు సన్నిహితులు కావడంతో యంత్రాంగం దీన్ని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఖమ్మంలోని మాస్‌లైన్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడారు. వాష్‌రూమ్‌ల్లో రహస్య కెమెరాలు అమర్చి వీడియోలు చిత్రీకరించారని విద్యార్థినులు తల్లడిల్లుతుండగా.. విచారణకు నెల సమయం అడిగిన యాజమాన్యం ఫేక్ న్యూస్ అని ప్రచారం చేయడం గర్హనీయమన్నారు. ఇకనైనా ఏపీ ప్రభుత్వం, పోలీసులు స్పందించి నిందితులను కఠినంగా శిక్షించడమే కాక కాలేజీ యాజమాన్యంపై కేసులు నమోదు చేసి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు శ్రీను, నరేందర్, యశ్వంత్, వెంకటేష్, లక్ష్మణ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

జాగృతి ఉద్యమాన్ని జయప్రదం చేయండి

ఖమ్మం మామిళ్లగూడెం: జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో నేటి నుండి ఈనెల 30 వరకు నిర్వహించనున్న నైతికతే నిజమైన స్వేచ్ఛ దేశ వ్యాప్త జాగృతి ఉద్యమాన్ని జయప్రదం చేయాలని మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు అస్మా అంజుమ్ కోరారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాగృతి లోగో ఆవిష్కరించారు. ఖిల్లా అధ్యక్షురాలు అస్మం, ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాజిమా షాహిన్ జిల్లా ఉపాధ్యక్షురాలు సమీనా, నుసరత్, హాజీరానదఫ్, నాజియా తబస్సు, ఫర్హానా, నసీమా, నూర్జహాన్, అరీఫా, పాతిమా తదితరులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లొద్దు

నేలకొండపల్లి: భారీ వర్షాల కారణంగా జాలర్లు చేపల వేటకు వెళ్లొద్దని ఎంపీడీఓ యం.యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం వివిధ శాఖల మండల అధికారులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు. వరదల నుంచి ప్రజలను కాపాడేందుకు తీసుకోవాల్సిన జాగ్రతలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఎవరూ ఉండొద్దని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఇమ్రాన్, ఇరిగేషన్ డీఈఈ మన్మథరావు, ఏఈ నరేష్, ట్రాన్స్ కో ఏఈ కె.రామారావు, మండల రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌లు ఆలస్యం మధుసూదన్‌రావు, రవి, హెడ్ కానిస్టేబుళ్ల సీతారాములు పాల్గొన్నారు.

గెస్ట్ లెక్చరర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టులకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ జి.పద్మావతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్–2, తెలుగు–1, హిస్టరీ–1, కామర్స్–2, మ్యాథమెటిక్స్–1, కెమిస్ట్రీ–1, కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్–1, బోటనీ–1, పోస్టులకు ఈ నెల 3 మధ్యాహ్నం 2 లోపు కళాశాలలో దరఖాస్తులు సమర్పించాలని పేర్కొన్నారు.

సేవలు అభినందనీయం..



ఖమ్మంమయూరి సెంటర్: ఆర్టీసీ సిబ్బందిని సత్కరిస్తున్న డీఎం, అధికారులు



ఖమ్మం సహకారనగర్: వైజీకే మూర్తికి సన్మానం

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీలో సుదీర్ఘకాలం వివిధ హోదాల్లో పనిచేసి విరమణ పొందుతున్న ఉద్యోగుల సేవలు అభినందనీయమని ఖమ్మం డీఎం దినేష్‌కుమార్ అన్నారు. ఖమ్మం ఆర్టీసీ డిపోలో పదవీ విరమణ పొందిన సిబ్బందికి అభినందన సభ ఖమ్మం కొత్త బస్టాండ్‌లో నిర్వహించారు. పదవి విరమణ పొందిన టీఐ ఆకుతోట శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి, కంట్రోలర్ చిరుమనేని రామయ్య, వెంకటరత్నమ్మ, కండక్టర్లు వినుకొండ రామయ్య, రజిని, పగడికత్తుల నాగేశ్వరరావు, కమల, పొనుగోటి సీతారామారావు, లక్ష్మిలను సన్మానించారు. అసిస్టెంట్ మేనేజర్ రామయ్య, ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: ప్రభుత్వ విద్య, శిక్షణ సంస్థలో ఇంగ్లీష్ లెక్చరర్‌గా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఎంద్రపల్లి గోపాల కృష్ణమూర్తి సేవలు అమోఘమని డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ సామినేని సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు డైట్ కళాశాలలో మూర్తిని ఘనంగా సన్మానించారు. లెక్చరర్లు బాలమురళి, పద్మ, సత్యనారాయణ, శ్రీనివాస రాజు, ఎర్రమల్ల శ్రీనివాసరావు, నగేష్, మాధవ రావు, నవీన్, జక్కంపుడి జగదీష్ పాల్గొన్నారు.

కేఎంసీలో స్ట్రీట్ వెండర్ల రిజిస్ట్రేషన్ మేళా



వివరాలు నమోదు చేస్తున్న ఫుడ్ ఇన్‌స్పెక్టర్

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నగరంలో వీధి వ్యాపారుల కోసం శనివారం కేఎంసీ కార్యాలయంలో ఫుడ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ మేళా నిర్వహించారు. గెజిటెడ్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ ఆర్.కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నగరంలోని స్ట్రీట్ వెండర్ల వివరాలను రిజిస్ట్రేషన్ చేసి వారికి సర్టిఫికెట్లను అందజేశారు. ప్రతీ స్ట్రీట్ వెండర్ తమ వివరాలను ఫుడ్ సెఫ్టీ శాఖలో నమోదు చేసుకొని తమ వ్యాపారాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కిరణ్‌కుమార్ సూచించారు. నగరంలో 550 మంది స్ట్రీట్ వెండర్స్ ఉన్నట్లు గుర్తించామని, తొలి రోజు మేళాలో 45 మందికి సర్టిఫికెట్లు జారీ చేశామన్నారు. మేయర్ పనుకొల్లు నీరజ ఈ మేళాను సందర్శించారు.

రుణమాఫీ వర్తించకుంటే అధైర్య పడొద్దు



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఏడీఏ

కామేపల్లి: రుణమాఫీ వర్తించని రైతులు అధైర్య పడొద్దని ఖమ్మం డివిజన్ ఏడీఏ కొంగర వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మండలంలోని ముచ్చర్ల రైతువేదికలో రుణమాఫీ వర్తించని రైతుల వివరాలను సేకరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రుణమాఫీకి అర్హులైన ప్రతీ రైతు వివరాలను సేకరించి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తామన్నారు. రుణమాఫీకి అర్హులై రేషన్‌కార్డు లేనివారి కుటుంబ నిర్ధారణ సర్వే చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ భూక్యా తారాదేవి, ఏఈఓ వేదిత, రైతులు యలమద్ది అప్పారావు, వెంకటేశ్వర్లు, పసుమర్తి సత్యనారాయణ, చల్లా వెంకన్న పాల్గొన్నారు.

కేన్సర్ నిర్ధారణ శిబిరం



మాట్లాడుతున్న రాయల నాగేశ్వరరావు

నేలకొండపల్లి: ఎన్ఆర్ఐ పేరెంట్స్ అసోసియేషన్, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్, గంగాధరరావు వైద్య శిబిరం, భక్తరామదాసు సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో నేలకొండపల్లిలో నిర్వహించిన ఉచిత కేన్సర్ నిర్ధారణ శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ప్రారంభించగా బసవతారకం వైద్యులు స్క్రీనింగ్ నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ సత్యనారాయణ, శివశంకర్, వినయ్, వైద్యాధికారులు రవిశంకర్, సులోచనరాణి, శాంతి, రామకోటేశ్వరరావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, రాధాకృష్ణ, ఝాన్సీ, ప్రమీలా, రవి, ఏటుకూరి రామారావు, కె.వెంకటరెడ్డి, ఉమామహేశ్వరీ, కొండలరావు, వెంకటేశ్వర్లు శ్రీనివాస్, లింగస్వామి పాల్గొన్నారు.

పరామర్శ..

నేలకొండపల్లి: ఇటీవల మృతిచెందిన మృతుల కుటుంబాలను, అనారోగ్యంతో, రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బాధితులను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు శనివారం పరామర్శించారు. నాయకులు బచ్చలకూరి నాగరాజు, అంజిని, లక్కం ఏడుకొండలు, వేణు, మామిడి సుభద్ర, సత్యనారాయణ, నరేష్ పాల్గొన్నారు.

ఏఓకు సన్మానం

తిరుమలాయపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ ప్రతిభా పురస్కారం అందుకున్న ఏఓ నారెడ్డి శ్రీనివాసరెడ్డిని శనివారం మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన రైతులు ఘనంగా సన్మానించారు. రైతులు కొవ్వూరి సత్తిరెడ్డి, పాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య మిత్రల నిరసన

ఖమ్మంవైద్యవిభాగం: ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమ్మెలో భాగంగా శనివారం 11వ రోజు ఖమ్మం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ఎదుట ఆరోగ్య శ్రీ మిత్రాలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తక్షణమే సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో విధులు బహిష్కరించి ఆందోళనలు నిర్వహిస్తామన్నారు.

విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన

కామేపల్లి: విద్యార్థులకు సులువుగా అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు బోధన సాగించాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి కె.రవికుమార్ సూచించారు. మండలంలోని గోవింద్రాల జెడ్పీహెచ్ఎస్‌ను శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు రికార్డులతో పాటు పదో తరగతి విద్యార్థుల సామర్థ్యాలు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. హెచ్ఎం బుగ్గినేని నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెళకువలు నేర్చుకుంటే గణితం సులభం

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు మెళకువలు నేర్చుకుంటే గణితం సులభంగా ఉంటుందని డాక్టర్ అడ్లూరు నరసింహమూర్తి అన్నారు. శనివారం నగరంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గణితంపై సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నర్సింహామూర్తిని సన్మానించారు. ప్రిన్సిపాల్ బి.అరుణ్‌కుమార్, అధ్యాపకులు రాజ్యలక్ష్మీ, తిరుపతిరావు, నాగలక్ష్మీ, చంద్రకళ, శ్రీనివాస్, సుజాత పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఆధ్వర్యంలో కులగణన చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 27న నిర్వహించనున్న చలోఢిల్లీ కార్యక్రమం కరపత్రాలను శనివారం నగరంలో ఆవిష్కరించారు. సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు ఎం.సంజీవరావు, పి.రమేష్, ఎస్‌కె.విశాఖ, కల్యాణి, ఇమ్మానుయేలు, అభిషేక్, ప్రభాకర్, దేవానాయక్, పృథ్వీ, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

ఖమ్మంరూరల్: మండలంలోని ఏదులాపురం పరిధిలోని వరంగల్ క్రాస్‌రోడ్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పాలేరు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్యా సురేష్‌నాయక్ రూరల్ తహసీల్దార్ పి.రాంప్రసాద్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సురేష్‌నాయక్ మాట్లాడుతూ.. వరంగల్‌క్రాస్‌రోడ్‌లో రేషన్‌షాప్ ఏర్పాటు చేయాలని, వైకుంఠధామంకు స్థలం కేటాయించాలన్నారు. స్పందించిన తహసీల్దార్ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. చారి శేషిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ సాధన జేఏసీ ఏర్పాటు



జేఏసీ కమిటీ ప్రతినిధులు

ఖమ్మంవ్యవసాయం: విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ సాధన జేఏసీని శనివారం కార్మికులు స్థానిక విద్యుత్ విశ్రాంతి భవనంలో ఏర్పాటు చేసుకున్నారు. ఈ జేఏసీ అధ్యక్షుడిగా గంటా శ్రీనివాసరావు, చైర్మన్‌గా ఎల్వీ కృష్ణారావు, కార్యదర్శిగా ఈ శ్రీకాంత్, కన్వీనర్‌గా అప్పిరెడ్డి, కో చైర్మన్‌గా వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా సైదులు, నర్సింహారావు, సహాయ కార్యదర్శిగా రాధ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నరేష్, సభ్యులుగా నాగరాజు, శ్రీనివాసరావు, సంధ్య, వేణులు ఎంపికయ్యారు.

కుండపోత.. రహదారులు మూసివేత..

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శనివారం వర్షం దంచికొట్టింది. ఖమ్మం నగరంలో సగటున 49.6 మి.మీల వర్షపాతం నమోదైంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానతో చెరువులు, వాగులు ఉధృతంగా ప్రవహిస్తూ అలుగులు పోస్తున్నాయి. చప్టాలపై, బ్రిడ్జీలపై వరద నీరు ప్రవహిస్తుండటంతో అధికారులు రాకపోకలు నిలిపివేశారు. జిల్లాలోని అనేక ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం చోటు చేసుకుంటుంది. వర్షంతో వరి, పత్తి, మిర్చి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. పలుచోట్ల ఇళ్లలోకి సైతం వరద నీరు చేరింది. – ఖమ్మం నెట్‌వర్క్




తిరుమలాయపాలెం: మేడిదపల్లి- సుబ్లేడు గ్రామాల మధ్య రాకపోకలు నిలిపివేస్తున్న అధికారులు



నేలకొండపల్లి: సుర్దేపల్లి-పాలారాం రహదారిని..



నేలకొండపల్లి: మోటాపురంలో..



ఖమ్మంఅర్బన్: మున్నేరు వరద ప్రవాహాన్ని పరిశీలిస్తున్న అధికారులు



తిరుమలాయపాలెం: బీరోలు చప్టాను పరిశీలిస్తున్న అధికారులు





ఖమ్మం నగరంలో కురుస్తున్న వర్షం



కామేపల్లి: అండర్‌బ్రిడ్జి కింద నిలిచిన నీరు